


**సురే వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే: 10 శనివారం సంపుటి: 29 సంచిక: 108

# మడియాలేశ్వర ఆలయంలో రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రమ్మ ప్రత్యేక పూజలు




అగ్నిన్యూస్,గిద్దలూరు(మే9):

ఆపరేషన్ సింధూర్ ఇప్పుడు జరుగుతున్న యుద్ధం అఖండ విజయం సాధించాలని, దేశం కోసం పోరాడుతున్న సైనికులకు, వివిధ విభాగాలకు నాయకులకు మనోధైర్యంఆత్మ శక్తి ఇవ్వాలని ఆ భగవంతుని ప్రార్ధిస్తూ గిద్దలూరు పట్టణంలో పర్యటించిన రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి (అడ్వకేట్) గిద్దలూరు(రజకుల కుల దైవం) శ్రీ శ్రీ శ్రీ మడియాలేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు రజక సంఘం నాయకులు శ్రీశ్రీశ్రీ మడియాలేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. ముందుగా చైర్మన్ సావిత్రమ్మ భారత దేశ సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి దేశ భద్రత కోసం, ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం పాకిస్తాన్ తో తలపడుతున్న పోరాటంచేస్తున్న సైనికుల కోసం మడియాలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి చైర్మన్ సావిత్రమ్మ మాట్లాడుతు రజకుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.రజకులు ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పాలకవీటి బాలచెన్నయ్య, గుడి అధ్యక్షులు చలిజాముల ఖాదరయ్యా, అలసందలపల్లి రామాంజనేయులు, ఆవులమంద శ్రీనివాస్,తూర్పనాటి గోపాల్, తురిమెళ్ళ సురేష్, కొమరోలు శ్రీనివాసులు, తిమ్మనపల్లి గురయ్య, అలసందలపల్లి పాండు, బూతు రాజు వెంకటేశ్వర్లు మద్దికట్ల దివాకర్ పొట్టి పల్లి అంకయ్య, హరికృష్ణ, టీచర్ సాంబ శివరావు, బోయలపల్లి కార్తిక్, బోయలపల్లి నాగ కిరణ్ ,ఎడవల్లి దుర్గాప్రసాద్ , శివ, అనుగోండు జస్వంత్ పాలక వీటి రంగయ్య, కొమరోలు సుబ్బారావు, టీచర్స్ శివ శంకర్, సుబ్బరాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఉడుముల ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం




### 16 ఏళ్ల అమ్మాయికి 2.8 కిలోల ఆండాశయ నీటి గడ్డ తొలగింపు

అగ్నిన్యూస్,పొదిలి(మే9):

పట్టణం లోని ఉడుముల ఆసుపత్రిలో డాక్టర్ ఎస్.వి. గీతికా రెడ్డి నేతృత్వంలో 16 సంవత్సరాల యువతికి 2.8 కిలోల బరువుతో ఉన్న ఆండాశయ నీటి గడ్డ (ఓవరిన్ సిస్ట్)ను శుక్రవారం విజయవంతంగా తొలగించడం జరిగింది.ఈ యువతి ఇటీవల తీవ్రమైన పొట్ట నొప్పి, వాంతులు,పొట్ట ఉబ్బుదల వంటి సమస్యలతో ఆసుపత్రికి చేరింది. వైద్య పరీక్షలలో ఆమె గర్భాశయం వద్ద భారీ నీటి గడ్డ ఉన్నట్లు గుర్తించబడింది.వెంటనే శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేసి, సంపూర్ణ ఓపెన్ శస్త్రచికిత్స విధానం ద్వారా ఆ గడ్డను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.వి. గీతికా రెడ్డి గారు మాట్లాడుతూ ఇంత పెద్ద గడ్డ చిన్న వయస్సులో రావడం అరుదు. దీన్ని తొలగించడంలో మా బృందం శ్రమించి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది.రోగిని తక్కువ సమయంలోనే కోలుకునేలా చూసాం.ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా కోలుకుంటూ ఉందని, వైద్య బృందం నిత్యం పర్యవేక్షిఅంటున్నామని తెలిపారు.ఉడుముల ఆసుపత్రి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ముందు ఉంటుందనీ తెలిపారు.

## సాగర్ కాలువ బ్రిడ్జి ని పరిశీలించిన మంత్రి బిసి జనార్ధన్, ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(మే9):త్రిపురాంతకం లోని సాగర్ కాలువపై సింగిల్ బ్రిడ్జని డబుల్ బ్రిడ్జి చేయుటకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కూటమి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడంతో శుక్రవారం రోడ్డు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ సాగర్ కాలువ బ్రిడ్జి ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఎరిక్షన్ బాబు మంత్రికి క్షుణ్ణంగా తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సురె వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా


మొదటి పేజి తరువాయి ...

అగ్నిన్యూస్,గిద్దలూరు(మే8): పట్టణంలోని శ్రీ వాసవి కల్యాణ మండపం నందు సీనియర్ జర్నలిస్ట్ సురె కృష్ణారావు, అంజనమ్మ ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు అయిన సాయి మేఘన,సాయినాధ్ లను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది



అగ్నిన్యూస్,మార్కాపురం(మే9):మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్,మార్కాపురం ఏపీ ఎన్జీ జిఓ అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో ఉన్నందున శుక్రవారం కార్యాలయంలో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వారిని కలసి ఆలస్యంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.




## నరసింహపురం, బడేఖాన్ పేట గ్రామాలలో రీసర్వే 2 ప్రారంభం



అగ్నిన్యూస్,మార్కాపురం(మే9): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రీసర్వే ప్రోగ్రాం లో భాగంగా 2 వ దశ నరసింహపురం, బడేఖాన్ పేట గ్రామాలలో ఈ పాటికే మొదలైంది. అందులో భాగంగా నరసింహారావు గ్రామ పరిధిలోని పోలేరమ్మ గుడి వెనుక భాగంలో ఉన్నటువంటి కాలనీని తహసీల్దార్ కె చిరంజీవి పరిశీలించారు. గతములో ఇచ్చిన ఇండ్ల ప్లాట్లు గృహములు కట్టుకొనక ఖాళీగా ఉన్నాయని, కొన్ని ప్లాట్లు చేతులు మారాయని తహసీల్దార్ దృష్టికి వచ్చిన వాటి పై కూడా విచారణ చేశారు. చట్ట ప్రకారం చర్య తీసుకోబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, సర్వేయర్ సంజీవయ్య లు ఉన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం హర్షణీయం



- ఉగ్రవాదులపై విజయవంతంగా దాడులు నిర్వహించి వారికి సరైన బుద్ధి చెప్పడం అభినందనీయం
- భారతీయులందరూ గర్వించాల్సిన సమయం
- ఉగ్రవాదం సమూలంగా నిర్మూలింపబడాలి
- మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(మే9): ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం హర్షణీయమని మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.పహల్గాంలో అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులపై విజయవంతంగా దాడులు నిర్వహించి వారికి సరైన బుద్ధి చెప్పడం అభినందనీయ మన్నారు.భారతీయుడిగా ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి గర్వించాల్సిన సమయమిదన్నారు.ఏ సంస్థ అయినా ఉగ్రవాదాన్ని పెంచి పోషించి అమాయకుల జోలికి వస్తే ఇదేరకంగా బుద్ధి చెప్పాలన్నారు.భారతీయుడిగా ఎటువంటి సహకారాన్ని అందించేందుకు ప్రతి పౌరుడూ సిద్ధంగా ఉండాలన్నారు.దేశం కోసం పోరాడుతున్న ఇండియన్ ఆర్మీకి,మన సైన్యానికి అన్ని రకాలుగా తోడుగా,అండగా నిలుద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉగ్రవాదులపై మన దేశ సైనికులు తీసుకుంటున్న చర్యలను ఆయన మరోమారు అభినందించారు.భవిష్యత్ లో భారత దేశం ప్రపంచంలోనే ఈ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని నాగార్జున రెడ్డి ఆకాంక్షించారు.



## మార్కాపురం డివిజన్ పరిధి ప్రజలకు డీఎస్పీ హెచ్చరిక




అగ్నిన్యూస్,కంభం(మే9):శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ  నాగరాజు హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో కంభం సర్కిల్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన డీఎస్పీ నాగరాజు ఈ వివరాలు వెల్లడించారు. దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని హెచ్చరించారు. మీకు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన ఏవైనా వాహనాలు చూసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ఆదేశాలు జారీ చేసిన వాటిని పాటించాలని డీఎస్పీ నాగరాజు అన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి




అగ్నిన్యూస్,గిద్దలూరు(మే9):రాచర్ల మండలం చోళ్ళవీడు గ్రామంలో తెలుగుదేశం నాయకులు బత్తిని రామకృష్ణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్బంగా వారికీ పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు మరిన్ని సేవలు అందించేలా కృషి చేయండి




అగ్నిన్యూస్,మార్కాపురం(మే9):రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం మార్కెట్ యార్డ్ ద్వారా అందిస్తున్న అందిస్తున్న సేవలను మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ పి.వి కృష్ణారావు మార్కెట్ యార్డ్ కార్యదర్శిని అడిగి తెలుసుకుని మార్కెట్ యార్డ్ పరిధిలోని రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చే విధంగా పనిచేయాలని కార్యదర్శిని కోరడమైనది. ఈ సందర్భంగా రైతులు పండించిన పంటలు మార్కెట్ యార్డు గోడౌన్ లో నిల్వ ఉంచిన వారికి వడ్డీ లేకుండా 2 లక్షల వరకు రుణం పొందవచ్చని కార్యదర్శి తెలిపారు. అదేవిధంగా గతంలో పనులు ప్రారంభించి నిలిచిపోయిన కోల్డ్ స్టోరేజీ పనులను స్థానిక ఎన్డీఏ శాసనసభ్యులు నారాయణరెడ్డి  ఆధ్వర్యంలో నిధులు కేటాయించుకొని పూర్తిచేసే విధంగా ముందుకు వెళ్తున్నామని కార్యదర్శి తెలిపారు.

## సూరె వారి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు




అగ్నిన్యూస్,గిద్దలూరు(మే9):గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన సూరె వెంకట కృష్ణారావు కుమార్తె చి.ల. సౌ. వెంకట వాసవీ మేఘన, జ్ఞాన సాయినాథ్ లకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి





అగ్నిన్యూస్,చీమకుర్తి(మే9): చీమకుర్తిలోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పోతిరెడ్డి వెంకట రామిరెడ్డి తన విధులు ముగించుకుని పేర్నమిట్టలోని తన ఇంటికి వెళ్తున్న సమయంలో సంతనూతలపాడు చెరువుకట్ట సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద లోడులో వెళ్తున్న లారీ ఢీకొనడంతో తీవ్రగాయాలై పరిస్థితి విషమించింది.రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై అజయ్ కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని కానిస్టేబుల్ పోతిరెడ్డి వెంకట రామిరెడ్డిని 108 ద్వారా ఒంగోలులోని ఆసుపత్రికి తరలించడం జరిగింది.




# అగోలు వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే9): గిద్దలూరు టౌన్ షాదిఖానా నందు అగోలు ప్రసాద్,నాఇమణి ల కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరు అయి నూతన వధూవరులు అయిన సాయి సాయి,ఆదిలక్ష్మిలను గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపి సమన్వయకర్త అన్నా రాంబాబు తదితర నాయకులు ఆశీర్వదించారు.

# నీటి సరఫరా సమస్యపై స్పందించిన కౌన్సిలర్ లొక్కు రమేష్



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే8): పట్టణంలోని నటరాజ్ బజార్ లో నాలుగు రోజుల నుంచి పైప్ లైన్ ద్వారా మురుగునీరు సరఫరా అవుతుంది.స్థానిక వార్డు ప్రజలు వెంటనే కౌన్సిలర్ దృష్టికి తీసుకుని వెళ్ళగా కౌన్సిలర్ వెంటనే స్పందించి భూమిలో ఉన్న ఇనుప పైప్ లైన్ తుప్పు పట్టి మురుగునీరు సరఫరా అవుతుందని నగర పంచాయతీ అధికారుల సహాయంతో ప్రజలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నూతన పైప్ లైన్ ను ఏర్పాటు చేశారు. తమ సమస్యపై స్పందించి వెంటనే పరిష్కరించి నందుకు కౌన్సిలర్ ఎక్కువ రమేష్ కి వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గజ్జలకొండలో గందరగోళం....! ఆ ఇద్దరి ఉద్యోగుల లీలలు అన్ని ఇన్ని కావు...!



(అగ్ని న్యూస్, మార్కాపురం)

గజ్జలకొండ 1 సచివాలయం ఉద్యోగులకు జీతాలు పెట్టేది ఎవరు? పరిపాలనాపరంగా అంతుపట్టని బదిలీలు.. గజ్జలకొండ 2 సచివాలయం ఎక్కడ ? తూర్పుపల్లి (గజ్జలకొండ - 2) ఈ రెండు సచివాలయల కు ఒకటే కార్యాలయం .. ఒకే సచివాలయంలో ఇద్దరు గ్రేడ్ 5 కార్యదర్శులు గత బదిలీలలో ... ఇరు పార్టీల రాజకీయ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న వైనం.. బయోమెట్రిక్ చూసే అధికారి కరువయ్యారూ ! జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు బేతకర్ చేస్తున్న ఉద్యోగులు... పరివేక్షణ చేయాల్సిన అధికారి చర్యలు శూన్యం... మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సీఎం ఆదేశాలు తుంగలో తొక్కుతున్న వైనం... గ్రామంలో అవ్వ తాతల కి వికలాంగులకి ఎగనామం పెట్టిన ఘనుడు... ఇంతకు ఎవరు ఏంటి అని అనుకుంటున్నారా గజ్జలకొండ సచివాలయంలో 1 పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి బాబా లీలలు... అవ్వ తాతలతో వేలిముద్రలు వేయించాడు కానీ డబ్బులు మాత్రం ఇవ్వని వైనం... ఏంటి అని ఆరా తీయని అధికారులు.. ఒకరి ఫోన్ తో వెలుగులోకి వచ్చిన విషయం... గత మూడు నెలల నుంచి ఇదే పరిస్థితి ప్రతినెల 30 నుంచి 50 మంది కి ఎన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుంది. వెలి ముద్రలు వేయించుకొని సర్వర్ పని చేయటం లేదు అని కల్లబొల్లి మాటలు చెబుతూ మోసానికి పాల్పడ్డాడు అసలు మొత్తం ఎంతమందికి పెన్షన్ పంపిణీ చేశాడు ఎంతమందికి వేలిముద్రలు వేయించుకొ ని డబ్బులు ఇవ్వలేదు అనేది ఇంతవరకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది..ఆ నోట ఈ నోట విషయం వెలుగులోకి వచ్చింది జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదులు చేశారు ఫలితం శూన్యం ! ఈ ఘనుడు తన జీవితం ప్రతినెల వస్తుంది కానీ అకౌంట్లో పడకుండా ఆపుకోవడం లో తన తెలివి అంతా ఇంతా కాదు బ్యాంకులో లోన్ తీసుకోవడం లోనుకు కట్ అవుతదేమో అని మరో అకౌంటు కొరకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది జీతం వచ్చేలాగా ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నాడు ఇంతటితో ఆగలేదు గ్రామంలో ఉన్నటువంటి నాయకులతో స్నేహం కుదుర్చుకుంటాడు ఆ తర్వాత మా అమ్మకు బాగాలేదు అన్న వచ్చేనెల ఇస్తా అంటూ కొంతమందికి పెద్ద మొత్తంలో ఎగనామం పెట్టిన వైనం...

జిల్లా అధికారులు ఈ విషయంలో అవ్వ తాతల కి న్యాయం చేస్తారా వేచి చూడాలి! గత బదిలీలలో ఎర్రగొండపాలెం మండలం నుంచి మార్కాపురం మండలం గజ్జలకొండకు పంచాయతీ కార్యదర్శి గా వచ్చిన గత సంవత్సరం నుండి ఇంటి పన్నులు కట్టించుకుని నగదు పంచాయతీకి జమ చేయకుండా సెలవు పై వెళ్లారు ప్రస్తుత ఇంచార్జి కార్యదర్శిని వివరణ అడగగా నాకు ఎలాంటి రికార్డు ఇవ్వలేదని తెలిపారు.

అసలు గజ్జలకొండ పంచాయతీలు ఏం జరుగుతుందనేది ఎవరికి అంతు చిక్కడం లేదు మార్కాపురం మండలంలో పెద్ద పంచాయతీ లు ఆ గ్రామలు పడమటిపల్లి , గజ్జలకొండ రెండు పంచాయతీలు కలిసి ఒక సచివాలయం సుమారు 800 వరకు హౌస్ పన్నులు కడుతుంటారు. మరి ఈ ఘనుడు ఎంతమంది దగ్గర పన్ను కట్టించాడు ? కట్టించిన అమౌంటు ట్రెజరీ ఆఫీస్ కు జమ చేయకుండా ఎవరైనా ప్రశ్నిస్తే నేను గ్రామంలో పని చేపించాను. గ్రామంలో అక్కడ మోటర్ బిగించాను , ఇక్కడ మోటారు వైరింగ్ చెల్లించాను, కంప తొలగించాను అంటూ.. కల్ల బొల్లి మాటలు చెప్పడం.. పంచాయతీలో ఏమి పనులు చేయించాడో అక్కడ ఉన్న నాయకులకు గ్రామ ప్రజలకే తెలియాలి. తీర్మానం లేకుండా, చెక్ పవర్ లేకుండా, డైరెక్ట్ గా ఇంటి పన్నుల డబ్బులు ఖర్చుపెట్టే అర్హత ఆయనకు ఎవరు ఇచ్చారు ? ఆయనకి గ్రామ ప్రజల ఆవేదన ..ఆయనతో ఒకటి రెండు సార్లు మాట్లాడే ప్రయత్నం చేసిన గ్రామంలో నాయకులతో మాట్లాడుకున్న నా ఇష్టం నేను ఖర్చు పెట్టాను మీరెవరు నన్ను అడగడానికి అనే పొంతన లేని సమాధానం.. పర్యవేక్షణ చేయాల్సిన స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న ఆ అధికారి పంచాయతీ కార్యదర్శి తో కుమ్మక్కయ్యారా ? అని ఇట్లే అర్థమవుతుంది. అతను సెలవు పై వెళ్లిన ఇంతవరకు చర్యలు శూన్యం ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిని ఏర్పాటు చేశాడు కానీ ఈయన విషయంలో ఏమాత్రం పట్టించుకోని వైనం.. మరి ఇరువురి ఉద్యోగులపై జిల్లా అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూద్దాం! ఈయన గతంలో త్రిపురాంతకం దోర్నాల పెద్ద పంచాయతీలలో పనిచేశాడు మరి ఇక్కడ ఇలా ఉందంటే మరి అక్కడ ఎలా చేశాడో ఇట్లే అర్థమవుతుంది. ఆ పంచాయతీల సంబంధించిన విషయాలు త్వరలో.....

మీ అగ్ని కథనంలో వస్తుంది.




ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822


Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)